క్లుప్తంగా

కూలీలకు డిమాండ్



క్రోసూరు: ఈ ఏడాది మిర్చి ధర పూర్తిగా పడిపోయింది. మిర్చి కోతల కోసం కూలీల డిమాండ్ విపరీతంగా ఉంది. ఏకకాలంలో కోతలన్నీ ఉండటంతో కూలీల కోసం రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు రూ.400 నుంచి రూ.450 కూలీ ఇస్తున్నారు. పొలం వద్దకు కూలీలను చేర్చేందుకు రవాణా ఖర్చులు అదనం.

తహసీల్దార్‌గా ధనలక్ష్మి బాధ్యతల స్వీకరణ



పెదకూరపాడు: తహసీల్దార్‌గా నీలం ధనలక్ష్మి గురువారం బాధ్యతలు స్వీకరించారు. నాదెండ్ల మండల డెప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగోన్నతిపై వచ్చారు. రెవెన్యూ సిబ్బంది తహసీల్దారుకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ బందగీ సాహెబ్, మండల అధ్యక్షుడు మంటి బాజీ, ప్రధాన కార్యదర్శి ఏడుకొండలు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సీత రామరాజు, సహాయ కార్యదర్శి మాతంగి శివ రామకృష్ణ, ఇమాంస, సుశీల, అనూష, ప్రసాదు, రంజాన్ బి.అప్పారావు, వెంకట్రావు ఉన్నారు.

వెంకటాయపాలెంలో పశు ఆరోగ్య శిబిరం

పెదకూరపాడు (బెల్లంకొండ): వెంకటాయపాలెం గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం గురువారం నిర్వహించారు. ఆవులకు, ఎద్లకు లంపీ స్కిన్ వ్యాధికి టీకా వేశారు. గేదెలకు, దూడలకు నట్టల నివారణ మందు తాగించారు. పశువులకు వైద్యం అందించారు. బెల్లంకొండ పశు వైద్యుడు బాలకృష్ణారెడ్డి వైద్య పరీక్షలు నిర్వహించారు.
క్రోసూరు: మండలంలోని 88 త్యాళ్లూరు, ఉయ్యందన గ్రామాల్లో పశు ఆరోగ్యశిబిరాలు గురువారం నిర్వహించినట్లు మండల పశు వైద్యుడు డాక్టర్ మల్లయ్య తెలిపారు. 40 పశువులకు సాధారణ, 25 పశువులకు గర్భధారణ చికిత్సలు, 125కు నులిపురుగుల నివారణ మందులు వేసినట్లు చెప్పారు. మొత్తం 190 పశువులకు వైద్య చికిత్స అందించినట్లు వెల్లడించారు.

మిర్చి పంట పరిశీలన

అచ్చంపేట: మండలంలోని తాడువాయిలో మిర్చి పంట పూత, పిందె తక్కువగా వస్తోందని, విత్తన లోపం ఉందన్న రైతుల ఆరోపణలపై వ్యవసాయ, ఉద్యానశాఖాధికారులు గురువారం పరిశీలన చేపట్టారు. దీనిపై హార్టికల్చరల్ అధికారి శ్రీనిత్య, ఏవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యాన శాస్త్రవేత్తలు తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. వారిచ్చిన నివేదికల ఆధారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతు సేవా కేంద్ర సిబ్బంది, మిర్చి రైతులు పాల్గొన్నారు.

డయల్ యువర్ డీఎంకు 8 వినతులు

సత్తెనపల్లి: పట్టణంలోని ఆర్టీసీ డిపోలో సత్తెనపల్లి పరిసర ప్రాంత ప్రయాణికులు, ప్రజలు ఆర్టీసీకి సలహాలు, సూచనలు ఇచ్చేందుకు గురువారం నిర్వహించిన డయల్ యువర్ డీఎంకు ఎనిమిది వినతులు వచ్చినట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ జీఎస్‌వీవీ కుమార్ తెలిపారు. ఆయా వినతులను ఆర్టీసీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

పాడి రైతులను ఆదుకునేందుకు శిబిరాలు



నకరికల్లు: పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకొని నాణ్యమైన పాల దిగుబడిని సాధించాలని పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ రామారావు సూచించారు. మండలంలోని కుంకలగుంట గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో రైతుల ప్రయోజనం కోసం ప్రతిగ్రామంలోను ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుంకలగుంట గ్రామంలో నిర్వహించిన సదస్సులో 62 గేదెలకు సాధారణ వైద్యం, 23 గేదెలకు గర్భకోశ చికిత్స, 21 గేదెలకు చూడిపరీక్షలు, 203 గేదెలకు, 34 దూడలు నులిపురుగుల మందులు తాపించినట్లు తెలిపారు. 300 గొర్రెలకు బొబ్బా వ్యాక్సిన్ వేయించినట్లు చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై నిఘా

గోళ్లపాడు(ముప్పాళ్ళ): గ్రామాల్లో అసాంఘిక చర్యలకు పాల్పడే వారిపై పోలీస్ నిఘా ఉంటుందని సత్తెనపల్లి రూరల్ సీఐ ఎం.వి.సుబ్బారావు హెచ్చరించారు. గోళ్లపాడు గ్రామంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, రోడ్డు భద్రతా నియమాలపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా సూచించారు. అనుమానాస్పద వ్యక్తుల సంచరిస్తే.. సమాచారం అందివ్వాలని కోరారు. ఎస్సై వి.సోమేశ్వరరావు పాల్గొన్నారు.

మాఘ మాసం.. మంచి ముహూర్తం

- మొదలైన మాఘ మాసం
- 15 రోజులు దివ్యమైన ముహూర్తాలు
- మోగనున్న పెళ్లి భాజాలు
- ఏడడుగులు వేయనున్న జంటలు
- కల్యాణ మండపాలు అడ్వాన్స్ బుకింగ్
- ఊపందుకున్న అనుబంధ వ్యాపారాలు
- ఎంతోమందికి పరోక్షంగా, ప్రత్యక్షంగా ఉపాధి



ముస్తాబైన కల్యాణ మండపం

అమరావతి: పుష్య మాసం చివరి అమావాస్య ముగిసింది. గురువారం మాఘ మాసంలోకి అడుగు పెట్టడంతో.. మౌన రాగాలు వీడి జంటలు జతకట్టే శుభ ముహూర్తాలు తరుముకొస్తున్నాయి. ఫిబ్రవరి 1 నుంచే ఊరూర పెళ్లి భాజాలు మోగనున్నాయి. కల్యాణ మండపాలు తోరణాలతో అలంకరించుకునేందుకు సిద్ధమవుతున్నాయి. ఒక్క వివాహాలకే కాదు.. గృహ ప్రవేశాలు, శంకుస్థాపనలు, నిశ్చితార్థాలు, అన్నప్రాసన, ఉపనయనం ఇలా అన్ని శుభ కార్యాలకు ముహూర్తాలు చూసుకునేలా పనిలో అందరూ నిమగ్నమవుతున్నారు.

మంచి ముహూర్తాలివే..

మాఘ మాసంలో అధికంగా పదిహేను ముహూర్తాలున్నాయి. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి మొదలు పెడితే.. 2, 3, 7, 8, 10, 13, 14, 15, 16, 17, 20, 21, 22, 23 తేదీలన్నీ మంచి ముహూర్తాలని పంచాంగం చెబుతోంది.

కల్యాణ మండపాలకు గిరాకీ

పల్నాడు జిల్లాలో సుమారు 3 వేలకు పైగా పెళ్లిళ్లు ఒక్క మాఘ మాసంలోనే జరుగుతాయని అంచనా. గత రెండుమూడు నెలల్లో మాటలు కుదిరినా, ముహూర్తాలు లేక నిలిచిపోయిన పెళ్లిళ్లు ఇప్పుడు జరగనున్నాయి. కల్యాణ మండపాలను ఇప్పటి నుంచే రిజర్వ్ చేసుకుంటున్నారు. మండపాలు దొరకని వారు తమ ఇళ్ల వద్ద, సమీపంలోని ఖాళీ స్థలాల్లో వివాహం జరుపుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

వ్యాపారాలకు కళ..

పెళ్లి అంటేనే పండగ. వివాహాలపై ఆధారపడిన వివిధ వ్యాపారాలు ప్రస్తుతం ఊపందుకున్నాయి. దుస్తులు, బంగారు అభరణాలు, అలంకరణ వస్తువులు, శుభకార్యాలకు అవసరమయ్యే సామగ్రి, పూల వ్యాపారం జోరుగా సాగుతున్నాయి. భోజనాలకు వినియోగించే నిత్యావసర వస్తువుల వ్యాపారం కూడా ఊపందుకుంది.



పెళ్లి సిద్ధమైన తెర

ఖర్చుకు తగ్గేదే లేదు..

స్తోమత తగ్గట్లు కుటుంబాలు పెళ్లిళ్ల ఖర్చు పెట్టేందుకు చూస్తున్నాయి. ఈ విషయంలో వధూవరులు కూడా తగ్గేదే లేదంటున్నారు. ఇక శ్రీమంతులు అయితే.. తమ స్టేటస్ కు తగ్గకుండా ఖర్చుకు ఏమాత్రం వెనకాడకుండా వివాహం వైభవంగా చేసేందుకు సిద్ధమవుతున్నారు.

రెండు కుటుంబాల పండుగ.. పలు ఇళ్ల ఉపాధి

పెళ్లి అనేది రెండు కుటుంబాల పండుగ కావొచ్చు. కానీ, ఎంతో అది ఉపాధి. పురోహితులు, డెకరేషన్, మంగళ, బ్యాండు వాయిద్య కళాకారులకు, ఫొటో, వీడియో గ్రాఫర్స్, పాట కచేరిల కళాకారులకు, ఈవెంట్ నిర్వాహకులకు ఈ నెల రోజులు ఉపాధి కొరవలేదు. ఇక విందులో సుమారు 25 నుంచి 125 కరాల పసందైన వంటకాలు వండి వడ్డించేందుకు క్యాటరింగ్ సంస్థలకు రూ.లక్షలు చెల్లిస్తున్నారు. అలాగే బ్యూటీ పార్లర్ నిర్వాహకులకు, ట్రావెల్స్ ఏజెన్సీలకు ఇలా ఒక పెళ్లి జరిగితే సుమారు 250 నుంచి వెయ్యి మంది వరకు ఉపాధి దొరుకుంది.

ఎంతో శ్రేష్ఠమైనది



మాఘ మాసం వివాహాలకు ఎంతో శ్రేష్ఠమైనది. ఈ ఏడాది మాఘ మాసంలో సుమారు 15 రోజుల పాటు ఏన్నో ముహూర్తాలున్నాయి. ఈ మాసం పెళ్లిళ్ల నిర్వహణకు వాతావరణ రీత్యా ఎంతో అనుకూలంగా ఉంటుంది. గతేడాది లానే పెళ్లిళ్లు అధికంగా జరిగే అవకాశం ఉంది.

– వారణాశి శ్రీధరశర్మ, పురోహితుడు, అమరావతి

అన్ని రంగాల్లో కూటమి ప్రభుత్వం అట్టర్‌ప్లాప్



మాట్లాడుతున్న సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డి

వైఎస్సార్ సీపీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్ రెడ్డి

సత్తెనపల్లి: ఎన్నికల సమయంలో సాధ్యం కానీ హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం తొమ్మిది మాసాల్లో అన్ని రంగాల్లో అట్టర్ ప్లాప్ అయ్యిందని వైఎస్సార్ సీపీ సత్తెనపల్లి సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆయన గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు సూపర్ సిక్స్ అమలు చేయాల్సిన ప్రభుత్వం..ఆ మాట వింటేనే భయపడుతోందన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉందన్న విషయం ఎన్నికలకు ముందు చంద్రబాబుకు తెలియదా అని ప్రశ్నించారు. కేవలం అధికార కోసమే తప్పుడు హామీలు ఇచ్చారని భార్గవ్‌రెడ్డి మండిపడ్డారు. ఇంట్లో ఎంత మంది ఉంటే అంతమందికి తల్లికి వందనం రూ.15 వేలు, ఆడబిడ్డ నిధి కింద మహిళలకు రూ.18 వేలు, నిరుద్యోగులకు రూ.3 వేలు, కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా రైతు భరోసా కింద రూ 20 వేలు, మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్న కూటమి ప్రభుత్వం ఇప్పుడు ఒక సిలిండర్ తో సరిపెట్టిందన్నారు. అప్పటి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే ప్రతిపక్ష నేతగా చంద్రబాబు రాష్ట్రం మరో శ్రీలంక అవుతుందని అన్నారని, దీనికి కూటని నేతలు వంత పాడి కేంద్ర ప్రభుత్వానికి సైతం ఫిర్యాదు చేశారన్నారు. ఇకనైనా ఎన్నికల హామీలను నెరవేర్చి కూటమి ప్రభుత్వం మాట నిలుపుకోవాలని హితవు పలికారు. లేదంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.వైఎస్సార్ సీపీ నియోజకవర్గ పరిశీలకుడు పడాల శివారెడ్డి, నాయకులు పక్కాల సూరిబాబు, చల్లంచర్ల సాంబశివరావు, పెండెం బాబురావు, షేక్ నాగూర్‌మీరాన్, రమావత్ కోటేశ్వరరావు నాయక్, రాయపాటి పురుషోత్తమరావు, భవనం రాఘవరెడ్డి, వేపూరి శ్రీనివాసరావు, నక్క శ్రీనివాసరావు, నాయకులు ఉన్నారు.

ఐకమత్యంతో ముందుకెళ్లాలి

ఏపీ వడియరాజుల సంక్షేమ సంఘం అధ్యక్షురాలు బేబీరాణి

సత్తెనపల్లి: ఐకమత్యంతో వడ్డెర సంఘ బలోపేతానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఏపీ వడియరాజుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వేముల బేబీరాణి అన్నారు. సత్తెనపల్లి పట్టణంలోని వాల్మీకినగర్ రామాలయంలో వడ్డెర సంఘం సత్తెనపల్లి పట్టణ మహిళా అధ్యక్షురాలిగా వేముల శ్రీదేవిని నియమించి, నియమక పత్రాన్ని గురువారం ఆమె అందించారు. ఈ సందర్భంగా జిల్లా వడ్డెర వెల్ఫేర్ బోర్డు మాజీ సభ్యుడు కొమెర వీరాంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన సమావేశం లో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వడ్డెర కులస్తులందరూ కుల సంఘంలో పనిచేయడానికి ఆసక్తి కనబరిచి ముందుకు రావాలని కోరారు. ఉపాధ్యక్షుడు బత్తుల నాగేశ్వరరావు మాట్లాడుతూ వడ్డెర కులం సంపూర్ణ అక్షరాస్యత వైపు పయనించి అన్ని రంగాల్లో యువత మెరికల్లాగా ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల శివ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బత్తుల ఈశ్వరి పాల్గొన్నారు. వేముల శ్రీదేవి మాట్లాడుతూ తన పై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను వడ్డెర కులం అభివృద్ధి కోసం పనిచేస్తానన్నారు. వేముల శ్రీదేవిని కుల ముఖ్యులను సన్మానించారు. సంఘ నాయకులు వేముల శ్రీనివాస రావు, బత్తుల వెంకటస్వామి, పల్లపు ధర్మారావు, ఒంటిపులి నాగేశ్వరరావు, గుంజి విజయ కుమార్, దేవళ్ళ వేలాద్రి, దేవళ్ళ నాగయ్య, పల్లపు తిరుపతయ్య, వల్లెపు బ్రహ్మం పాల్గొన్నారు.



శ్రీదేవికి నియమక పత్రం అందిస్తున్న బేబిరాణి

ప్రమాదపు అంచు



అమరావతి: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మంజూరు చేసిన నరుకుళ్లపాడు మేళ్లవాగు బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు బీటలు వారి ప్రమాదకరంగా మారింది. సుమారు రూ.6 కోట్లతో 2016 కృష్ణా పుష్కరాలకు ఈ బ్రిడ్జిని నిర్మించారు. అప్రోచ్ రోడ్డుకిరువైపులా సుమారు అడుగు వెడల్పు, నాలుగు అడుగుల లోతుతో 60అడుగుల మేర ఏర్పడిన బీటలు వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. బ్రిడ్జి మీద ప్రయాణించేటప్పుడు ఎంతో జాగ్రత్తగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక రాత్రిళ్లు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు భయభ్రాంతులకు గురవుతున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలు



నకరికల్లు: ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని, ప్రతి ఒక్కరూ కోడ్ నిబంధనలు పాటించాలని ఎంపీడీఓ జి.కాశయ్య తెలిపారు. నకరికల్లులోని పలువురు నాయకుల విగ్రహాలకు గురువారం ముసుగు వేశారు.

ఎన్నికల కోడ్ అతిక్రమిస్తే చర్యలు

ముప్పాళ్ళ: కృష్ణా–గుంటూరు పట్టభద్రులు నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నట్లు తహసీల్దార్ ఎం.భవానిశంకర్ గురవారం తెలిపారు. ఎన్నికల నిబంధలను అతిక్రమించిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్చి 8వ తేదీ వరకు కోడ్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాయిదా

సత్తెనపల్లి: మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం వాయిదా వేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ చల్లంచర్ల లక్ష్మీ తులసి గురువారం తెలిపారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఎమ్మెల్సీ ఎన్నికలు జరుపుటకు మార్చి ఎనిమిది వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున శుక్రవారం జరగాల్సిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం వాయిదా వేసినట్లు తెలిపారు.

బలిజేపల్లి చెరువు చేపల వేలం రూ.5.70 లక్షలు



రాజుపాలెం: మండలంలోని బలిజేపల్లిలోని 73 ఎకరాల చేపల చెరువుకు రెండేళ్లకు గాను పంచాయతీ కార్యాలయంలో బహిరంగ వేలం పాట గురువారం నిర్వహించారు. ఈ వేలం పాట డివిజన్ పంచాయతీ అధికారి లక్ష్మణ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. బలిజేపల్లి గ్రామానికి చెందిన పల్లపాటి పెద్దిరాజు రూ.5.70 లక్షలకు వేలం దక్కించుకున్నారు. సర్పంచ్ గొతుకట్ల జ్యోతి, ఈవోపీఆర్డీ ముక్కంటి, పంచాయతీ కార్యదర్శులు మహంకాళమ్మ, సురేష్, ముత్తియార్ పాల్గొన్నారు.

కుష్ఠు నిర్మూలనకు ప్రజలు సహకరించాలి

సత్తెనపల్లి: కుష్ఠు వ్యాధిపై ప్రజలంతా అవగాహన పెంచుకొని 2027 సంవత్సరం నాటికి వ్యాధిని దేశం నుంచి పూర్తిగా నిర్మూలించేందుకు ప్రజలంతా సహకరించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ రమావత్ కోటేశ్వరరావు నాయక్ పిలుపునిచ్చారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం పట్టణంలోని రెండవ సచివాలయంలో నిర్వహించిన జాతీయ కుష్ఠు వ్యాధి వ్యతిరేక దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కోటేశ్వరరావు నాయక్ మాట్లాడుతూ స్పర్శ లేని మచ్చలు, కాళ్లు, చేతులు తిమ్మిర్లు, బొబ్బలు రావడం వంటి లక్షణాలు ఉంటే సమీపంలోని ప్రభుత్వ వైద్యశాల లో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రెండవ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



కుష్ఠువ్యాధి నిర్మూలన పై ప్రతిజ్ఞలో వైస్ చైర్మన్ కోటేశ్వరరావు నాయక్

మహాత్ముడి అడుగుజాడల్లో నడుద్దాం



వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గాంధీ చిత్ర పటానికి నివాళ్ళులర్పిస్తున్న డాక్టర్ భార్గవ్‌రెడ్డి



గాంధీబొమ్మల సెంటర్‌లో దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



గాంధీచౌక్‌లో మహాత్మాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేస్తున్న మాడా మల్లిఖార్జునరావు



పెదకూరపాడులో గాంధీ చిత్రపటానికి నివాళి

సత్తెనపల్లి: అహింస, సత్యాగ్రహాలే ఆయుధాలుగా దేశానికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు అందించిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి పిలుపు నిచ్చారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ పరిశీలకుడు పడాల శివారెడ్డి, నాయకులు పక్కాల సూరిబాబు, బాసు లింగారెడ్డి, చల్లంచర్ల సాంబశివరావు, పెండెం బాబురావు, షేక్ నాగూర్ మీరాన్, రమావత్ కోటేశ్వరరావు నాయక్, షేక్ మౌలాలి, రాయపాటి పురుషోత్తమరావు, వేపూరి శ్రీనివాసరావు, భవనం రాఘవరెడ్డి, నక్క శ్రీనివాసరావు పాల్గొన్నారు.

- ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పట్టణంలోని గాంధీ బొమ్మల సెంటర్‌లో మహాత్మా గాంధీ వర్ధంతి నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి, విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. టీడీపీ, ఆర్యవైశ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.
- అభ్యుదయ విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి పట్టంలోని గాంధీ చౌక్‌లో గురువారం నిర్వహించారు. గాంధీ విగ్రహానికి సమితి అధ్యక్షుడు మాడా మల్లికార్జున వేసి నివాళులర్పించారు. సమితి సభ్యులు పాల్గొన్నారు.
- వాసవి మణికంఠ క్లబ్ సత్తెనపల్లి ఆధ్వర్యంలో పట్టణంలోని సబ్‌జైలు ఎదుట గాంధీ వర్ధంతి నిర్వహించారు. మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. 21వ వార్డులోని మహాలక్ష్మమ్మ చెట్టు వద్ద ఆర్యవైశ్య మహిళలు, క్లబ్ సభ్యులు స్వచ్ఛభారత్‌లో భాగంగా వీధులను శుభ్రపరిచారు. క్లబ్ జోన్ చైర్మన్ వనమా నాగేశ్వరరావు, అధ్యక్షుడు కొప్పురావూరి కాశి వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.
- కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరి జ్ఞానరాజ్‌పాల్ మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీసీసీ కార్యదర్శి మాధంశెట్టి వేదాద్రి పాల్గొన్నారు.
- పట్టణంలోని సబ్ జైలు ఎదుట మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ప్రజా చైతన్య భారతి ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి నిర్వహించారు. చైతన్య భారతి అధ్యక్షుడు దూబగుంట్ల జానకి రామారావు పాల్గొన్నారు.

లెప్రసీపై అవగాహన

పెదకూరపాడు: బెల్లంకొండ మండలంలోని చంద్రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా స్పర్శ కార్యక్రమంలో భాగంగా లెప్రసీ నివారణపై అవగాహన కల్పించారు. వైద్యాధికారి కె.వి కోటేశ్వరరావు మాట్లాడుతూ లెప్రసీ నివారణకు వైద్య సిబ్బంది కృషి చేయాలని కోరారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. సీహెచ్‌ఓ మణికుమార్, సూపర్‌వైజర్ భాష, ఎల్‌టీ రమేష్, ఫార్మసిస్ట్ శ్రీవల్లి, సత్యనారాయణ పాల్గొన్నారు.

పెదకూరపాడు: శాంతి, అహింస ఆయుధాలుగా జాతిపిత మహాత్మా గాంధీ స్వాతంత్ర్య పోరాట పటిమ ఎందరికో ఆదర్శమని హెచ్‌ఎం కె.వి రమణ అన్నారు. స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. సాంబశివరావు, నాగరాజు పాల్గొన్నారు.

క్రోసూరు: జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని క్రోసూరులోని వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు గ్రంధి విజయకుమార్ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ సెంటర్, పోలీసు స్టేషన్ వద్ద ఉన్న గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఆర్యవైశ్యనాయకులు, ఎస్‌ఐ నాగేంద్రరావు పాల్గొన్నారు. పీహెచ్‌సీలో కుష్ఠు నివారణ దినోత్సవం నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పించారు. పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ ధనుష్, డాక్టర్ సాధ్ పాల్గొన్నారు. ప్రతిజ్ఞ చేయించారు.

అచ్చంపేట: మహాత్మా గాంధీ అడుగుజాడలో ప్రతి ఒక్కరూ నడవాలని వాసవీ క్లబ్ నాయకులు సూరే వెంకట కోటిలింగం అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా వాసవీక్లబ్, హసవీక్లబ్ క్వీన్స్, మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక రామాలయం ముందున్న గాంధీ, పొట్టిశ్రీరాములు విగ్రహాలకు గురువారం పలువురు పూలమాలలు ఘన వేసి నివాళులర్పించారు. బ్రాహ్మణ సేవా సంఘ రాష్ట్ర నాయకుడు కోనంకి మారుతి, 3 వాసవీ క్లబ్ సభ్యులు కొప్పరావూరి మురళి, అడ్డగిరి పార్థసారధి, భవిరిశెట్టి రవికుమార్, కొత్తమాసు శంకర్, గ్రంథ రామచంద్రయ్య, వాసవీక్లబ్ క్వీన్ సభ్యులు పులిపాటి పద్మ, అడ్డగిరి సుశీల, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు గుండా రమేష్‌బాబు, గ్రంధి రామకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మాగాంధీ వర్ధంతి

రాజుపాలెం: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహాత్మాగాంధీ వర్ధంతిని గురువారం నిర్వహించారు. సిబ్బంది గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుష్ఠు నివారణకు ప్రతిజ్ఞ చేశారు. హెల్త్ సూపర్‌వైజర్ జీవన్‌రావు, స్టాఫ్ నర్సు సౌజన్య, ఆరోగ్య సిబ్బంది మహేష్ బాబు, కోటేశ్వరరావు, శివ, రాజ్యలక్ష్మి, తిరుపతమ్మ, రమాదేవి, ఆశా కార్యకర్తలు ప్రసన్నలక్ష్మీ పాల్గొన్నారు.

మేనిఫెస్టోను దైవంగా భావించిన వైఎస్ జగన్

మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



పెదకూరపాడు: మేనిఫెస్టో అంటే ఒక భగవద్గీత, బైబిల్, ఖురాన్‌లా భావించి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన వ్యక్తి మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి అని మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. అలివికాని హామీలతో, అబద్ధపు మాటలతో ఏరుదాటిని తర్వాత తెప్ప తగలేసే వ్యక్తి సీఎం చంద్రబాబు నాయుడు అని గురువారం ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. కరోనా కష్ట కాలంలోని ఇచ్చిన ప్రతి హామీని జగన్ నెరవేర్చారని గుర్తుచేశారు. చంద్రబాబులా అలివికాని హామీలు ఇచ్చి ఉన్నట్లయితే జగన్ 175కు 175 సీట్లు సాధించుకునేవారన్నారు. 2024లో జనసేన, బీజేపీతో జతకట్టి కూటమిగా ఏర్పడి సూపర్ సిక్స్‌లంటూ బూటకపు మాటలు చెప్పబట్టే ప్రజలను చంద్రబాబు మోసం చేయగలిగారన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలు సాధ్యపడదని, రాష్ట్ర బడ్జెట్ సరిపోదని, అలాంటి తప్పుడు హామీలు తాను ఇచ్చి ప్రజలను మోసగించలేనని అనాడే జగన్‌మోహనరెడ్డి చెప్పారని గుర్తుచేశారు.

వంద రోజుల పనిదినాలు చూపించాలి

డ్వామా పీడీ సిద్దలింగమూర్తి

అచ్చంపేట: వచ్చే వేసవిలో వలసలు నివారణకు ప్రతి ఒక్కరికి వందరోజుల ఉపాధి పని దినాలు చూపించే లక్ష్యంతో సిబ్బంది పనిచేయాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.సిద్ధలింగమూర్తి తెలిపారు. రోకటిగుంటవారిపాలెం, కోగంటివారిపాలెం గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న మినీ గోకులం షెడ్లను, వేల్పూరులో పండ్ల తోటలను గురువారం ఆయన పరిశీలించారు. నీలేశ్వరపాలెంలో నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్లు, ఓర్వకల్లులో జరిగే ఉపాధి పనులను పరిశీలించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో సమీక్షించారు. అడిగినవారందరికి వంద రోజుల పనులు చూపించేందుకు ఫాం పాండ్లు, ఇంకుడు గుంతలు, చేపపిల్లల పెంపకం కుంటలు తదితర పనులపై అవగాహన కల్పించాలన్నారు. ఎంపీడీవో కోయ శ్రీనివాసరావు, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ పి.వెంకటనారాయణ, ఏపీవో సీహెచ్ వెంకటేశ్వర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డు అసిస్టెంట్లు పాల్గొన్నారు.



షెడ్డు పరిశీలిస్తున్న డ్వామా పీడీ